

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


# అట్టహాసంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శన








**నెల్లూరు, ఆగస్టు 15, ప్రభతవార్త – కలెక్టరేట్** 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. శనివారం ఉదయం నెల్లూరు నగరంలోని పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్లతో కలిసి మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ 80వ స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని, జిల్లా ప్రగతి నివేదికను ప్రజలకు వివరించారు.

**- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు...** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. పొదలకూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, నెల్లూరు అవెన్యూ ఇంగ్లీష్ మీడియం స్కూల్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ముత్తుకూరు, శేషు ఇంగ్లీష్ మీడియం స్కూల్ బుజబుజ నెల్లూరు, గొలగమూడిలోని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, పొదలకూరులోని అమరావతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థినీ విద్యార్థుల ప్రదర్శనలు దేశభక్తిని ఉట్టిపడేలా అందరినీ ఆకట్టుకున్నాయి. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల విద్యార్థులను అభినందించారు.

**- రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించిన వివిధ శాఖల శకటాలు...** రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ సాగిన వివిధ ప్రభుత్వ శాఖల శకటాలు అందరినీ ఆకట్టుకున్నాయి. జిల్లా వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల శకటం, ఐసిడిఎస్, పంచాయతీరాజ్, జిల్లా విద్యాశాఖ, పరిశ్రమల శాఖ, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, మత్స్యశాఖ, ఏపీఎస్ఆర్టీసీ, విద్యుత్ శాఖ, జిల్లా అగ్నిమాపక శాఖ శకటాలు తమ శాఖల పనితీరును అద్దం పట్టేలా ప్రదర్శనలు ఇచ్చాయి. ఇందులో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ శకటానికి మొదటి స్థానం, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖల శకటాలకు ద్వితీయ స్థానం, జిల్లా వ్యవసాయ శాఖ, పరిశ్రమల శాఖ శకటాలకు తృతీయ స్థానం లభించాయి.

**- స్టాళ్లను సందర్శించిన మంత్రి నారాయణ, కలెక్టర్...** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీసు కవాతు మైదానంలో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి పొంగూరు నారాయణ, కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల, జేసీ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లాస్థాయి అధికారులు పరిశీలించారు. ఐసిడిఎస్, మెప్మా, వైద్యారోగ్యశాఖ, ఐటిడిఏ, హ్యాండ్లూమ్స్, బీసీ, ఎస్సీ వెల్ఫేర్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించేలా ఏర్పాటు చేసిన స్టాళ్లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను అధికారులు మంత్రి నారాయణ, కలెక్టర్‌కు వివరించారు.

**- ఆస్తులు పంపిణీ చేసిన మంత్రి నారాయణ, కలెక్టర్...** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి కోసం ఎగ్ కార్టులను మహిళలకు మంత్రి నారాయణ, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. ఆరుగురు లబ్ధిదారులకు రూ.35 వేల విలువ కలిగిన ఎగ్ కార్టు, రూ.15 వేల విలువ గల వంట పాత్రలు కలిపి మొత్తం రూ.50 వేల విలువ గల యూనిట్‌ను 100% సబ్సిడీతో స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు అందించారు. అలాగే రూ.13 లక్షల విలువైన ఫిష్ కంటైనర్‌ను లబ్ధిదారునికి అందించారు. పీఎం అజయ్ 11 ద్వారా ఐదుగురు లబ్ధిదారులకు రూ.3 లక్షల విలువ చేసే ఆటోలను అందించారు. మంత్రి నారాయణ స్వయంగా ఆటోలు నడిపి లబ్ధిదారులకు ఆటోలను అందజేశారు. ఈ ఆటోలను సద్వినియోగం చేసుకొని మెరుగైన ఉపాధి పొందాలని లబ్ధిదారులకు సూచించారు. అలాగే ఐటిడిఏ ఆధ్వర్యంలో ఆరుగురు మత్స్యకారులకు సైకిల్, వలతో కూడిన యూనిట్లను పంపిణీ చేశారు. ఒక్కొక్క యూనిట్ విలువ రూ.10 వేలు కాగా, సబ్సిడీతో వీటిని అందిస్తున్నట్లు ఐటిడిఏ అధికారులు తెలిపారు.

**- విశిష్ట సేవలందించిన వారికి ప్రశంసాపత్రాలు పంపిణీ...** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన అధికారులు, సిబ్బందికి, వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన కళాకారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు మంత్రి నారాయణ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను, పోలీసు అధికారులకు సేవా పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, ఏఎస్పీ సౌజన్య, జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ నందన్, పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, జిల్లాస్థాయి అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోలుకున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

- నేడు యధావిధిగా కార్యక్రమాల నిర్వహణ



**నెల్లూరు, ఆగస్టు15 ప్రభాతవార్త–విద్య** శనివారం తిరుపతి జిల్లాలో నిర్వహించిన 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్టేజి మీదనే అస్వస్థతకు గురైయ్యారు. అక్కడే ఉన్న వైద్యుల బృందం తక్షణం స్పందించి ప్రాథమిక చికిత్సను అందించి కొంత విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. మంత్రి ఆనం స్టేజిమీదే అశ్వస్థతకు గురికావటంతో అక్కడి జిల్లా అధికారులు, ప్రజలు , ఆనం కుటుంబ అభిమానులు, పార్టీ కార్యకర్తలు తీవ్ర ఆందోళనకు గురైయ్యారు. కాగా కొంత విశ్రాంతి తరువాత ఆనం కోలుకుని తిరిగి స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. శనివారం సాయంత్రం తిరుపతి నుండి నెల్లూరులోని మంత్రి ఆనం ఆయన నివాసానికి చేరుకున్నారు. కాగా మంత్రి ఆనం పూర్తిగా కోలుకున్నారని, ఆయన ఆరోగ్యం సాదారణ స్ధితికి చేరుకుందని, షెడ్యూల్ ప్రకారం నేడు ఆత్మకూరు నియోజకవర్గంలో జరగాల్సిన సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి ఆనం పాల్గొంటారని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. ఆనం ఆరోగ్యంపై ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అంసరం లేదని వారు స్పష్టం చేశారు.

## కావలిలో సెంట్రల్ లైటింగ్‌ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**కావలి, ఆగష్టు 15, ప్రభాత వార్త** కావలి ఉదయగిరి జాతీయ రహదారిలో బుడంగుంట క్రాస్ రోడ్డు నుండి కావలి పట్టణం వరకు రూ.57 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సెంట్రల్ లైటింగ్ ను కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సమక్షంలో శనివారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ప్రారంభించడం జరిగింది. ఈ సెంట్రల్ లైటింగ్ పట్టణంలోకి వచ్చే ప్రజలకు వాహనదారులకు, కావలి పట్టణానికి ఎంతో ఆకర్షణగా పిలిచింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలకు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు క్రేన్ సహాయంతో భారీ గజమాల వేసి ఘనంగా సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, ఆర్డీవో ఎలీషా బాబు, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, కూటమి పార్టీల నాయకులు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## వైకాపా జిల్లా కార్యాలయంలో ఘనంగా స్వతంత్ర దినత్సోవ వేడుకలు



**నెల్లూరు, ఆగస్టు15 ప్రభాతవార్త–విద్య** శనివారం నగరంలోని స్థానిక పొదలకూరు రోడ్డులోని వైకాపా జిల్లా కార్యాలయంలో 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, వైకాపా మాజీ జిల్లా అధ్యక్షులు, నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలు ముఖ్యఅతిథులుగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతు ఎందరో మహనుభావుల ప్రాణత్యాగమే నేడు మనం అనుభవిస్తున్న స్వతంత్ర వాయువులని, అమరుల ఆశయస్ధానకు యువత కృషిచేయ్యాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతు దేశం కోసం పోరాడి అమరులైన స్వతంత్ర సమరయోదల త్యాగాలను వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం స్వతంత్రానికి ముందున్న పాలన సాగుతుందన్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగం సాగుతుందని, దీనిని అరికట్టాలన్నారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడమే కూటమి విధిగా మారిపోయిందన్నారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదని, రానున్న రోజుల్లో తమ పార్టీ తప్పక అధికారంలోని వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహానుభావుల ఆశయాలను ఆచరించేందుకు కృషి చేద్దాం-మేయర్




**నెల్లూరు కార్పోరేషన్, ఆగస్టు 15 ప్రభాతవార్త :** ఎందరో మహనుభావుల త్యాగాల ఫలాన్ని స్వాతంత్ర్యం రూపంలో నేడు మనం అనుభవిసున్నామని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్ళేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతల వహించాలని నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ దేవరకొండ సుజాత పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని కార్పోరేషన్ కార్యాలయంలో శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ముందుగా కమిషనర్ వై.నందన్‌తో కలిసి మహాత్మాగాంధీ, భారతరత్న అంబేద్కర్‌ల చిత్రపటాలకు మేయర్ నివాలులు అర్పించారు. అనంతరం జాతీయ జెండాను మేయర్ ఆవిష్కరించి మాట్లాడారు. స్వాతంత్ర్య సమయోదుల స్ఫూర్తితో నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆమె సూచించారు. ప్రజలంతా తమ కర్తవ్యాలను క్రమశిక్షణగా నిర్వహిస్తే దేశం సుభిక్షంగా మారుతుందని మేయర్ తెలిపారు. అనంతరం కమిషనర్ వై.నందన్ మాట్లాడుతూ స్వతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న మహనీయుల జీవితాలను యువత అదర్శంగా తీసుకుని, భారతావని అభివృద్ధికి తోడ్పాడాలని ఆకాంక్షించారు. వేడుకల్లో భాగంగా మున్సిపల్ పాఠశాలల ఎన్‌సిసి విద్యార్థులు ఆలపించిన గీతాలు, ప్రదర్శించిన కవాతు, డ్రిల్, బ్యాండ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా నగరపాలక సంస్థలో ఉత్తమ ప్రతిభ కనపరచిన వివిధ విభాగాల అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలను మేయర్, కమిషనర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు కరీముల్లా, కోఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ హిమబిందు, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, డిప్యూటి డైరెక్టర్ మాధురి, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, మున్సిపల్ పాఠశాలల ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- జిల్లా ఎస్పీ అజిత వెజెండ్ల

- జిల్లా పోలీసు కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ



**నెల్లూరు క్రైం, ఆగస్టు 15, ప్రభాతవార్త** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బందికి మిఠాయిలు పంచిపెట్టి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాల స్ఫూర్తితో దేశ అభివృద్ధి, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. అలాగే, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి, సౌభాగ్యం కలగాలని కోరుకుంటూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ సిహెచ్. సౌజన్య, ఏఆర్ అడిషనల్ ఎస్‌పి అప్పారావు, ఏఆర్ డిఎస్పి చంద్ర మోహన్, ఎస్బి సీఐ దశరద రామారావు, ఏఓ చంద్రమౌళి, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సాధనలో యువత భాగస్వామ్యం కీలకం

- 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణం మనందరి బాధ్యత

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల - కలెక్టరేట్లో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు






**నెల్లూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త – కలెక్టరేట్:** నెల్లూరు కలెక్టరేట్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల కలెక్టరేట్లోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 100 అడుగుల స్థూపం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. చిన్నారులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, భారత్ మాతాకీ జై నినాదాలు చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని కలెక్టర్ నింపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ మనపై, ముఖ్యంగా యువతపై ఎంతో పెద్ద బాధ్యత ఉందన్నారు. స్వర్ణాంధ్ర, స్వర్ణ భారత్, వికసిత్ భారత్ దిశగా మనం ప్రయాణం ప్రారంభించామని తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించేందుకు రాబోయే సంవత్సరాల్లో ప్రతి ఒక్కరూ మరింత కష్టపడి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మనకు స్వాతంత్రం అందించేందుకు మహాత్మా గాంధీ, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ వంటి స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను, వారు పడిన కష్టాలను మనం ఎప్పటికీ గుర్తుపెట్టుకోవాలని కలెక్టర్ అన్నారు. వారి త్యాగాల స్ఫూర్తితో రాబోయే రోజుల్లో దేశాభివృద్ధిలో మనం కూడా ఏదో ఒక విధంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాబోయే సంవత్సరాల్లో మరింత కష్టపడి 2047 నాటికి స్వర్ణాంధ్ర, స్వర్ణ భారత్, వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించే దిశగా పనిచేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జిల్లా కలెక్టర్‌గా ప్రతి ఒక్కరికీ తాను ఒక విజ్ఞప్తి చేస్తున్నానని, తమకు సాధ్యమైనంత మేరకు భారతదేశ అభివృద్ధి కోసం పనిచేయాలని కోరారు. దేశ ఐక్యత కోసం పనిచేయడంతో పాటు మన దేశానికి, మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్వో విజయ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ జిల్లా కార్యాలయంలో మువ్వన్నెల జెండా

ఎగురవేసిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు, శాసన మండలి సభ్యులు బీద రవిచంద్ర



**నెల్లూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త – వైద్యం** తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో 80వ స్వాత్రంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా, టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించిన టీడీపీ నేతలు. జాతీయ గీతం ఆలపించి, జాతీయ జెండాకు గౌరవ వందనం చేసిన అనంతరం టిడిపి కార్యకర్తలకు, నాయకులకు బీద మిఠాయిలు తినిపించి ఆనందం పంచుకున్నారు. దేశ స్వాతంత్రం కై అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను ఈ సందర్భంగా బీద రవిచంద్ర గుర్తు చేసుకున్నారు. వారి ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ వేడుకలో పాల్గొన్న రాష్ట్ర ఇన్లాండ్ వాటర్ వేస్ చైర్మన్ జెడ్ శివప్రసాద్, రాష్ట్ర కనీస వేతనాల చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచల బాబు యాదవ్, మామిడాల మధు, జెన్నీ రమణయ్య, పనబాక భూలక్ష్మి, పిల్ రావు, జలదంకి సుధాకర్, సుబ్బారావు, పిట్టీ సత్యనారాయణ, షాబీర్ ఖాన్, అమ్ములా, మాతంగి కృష్ణ, దర్శి హరిక్రిష్ణ, దోర్నాల హరిబాబు, తాళ్లస్వామి, జ్ఞానేంద్ర, సురేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభా అవార్డును అందుకున్న ఆర్ఐఓ వరప్రసాదరావు



**నెల్లూరు, ఆగస్టు15 ప్రభాతవార్త–విద్య** విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందు కుగానూ ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్ష ణ అధికారి (ఆర్ఐఓ) టి.వరప్రసాద రావు ఉత్తమ ప్రతిభా అవార్డును అందుకున్నారు. శనివారం నగరంలోని స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో అత్యత వెభవంగా నిర్వహించిన 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా చేపట్టిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లా, జాయింట్ కలెక్టర్ మెగిలి వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్లల చేతలమీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ఐఓ మాట్లాడుతు ఈ అవార్డు తన బాధ్యతలను మరింత పెంచిందని, రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంగా విధులు నిర్వహిస్తామన్నారు. కాగా ఆర్ఐఓకు అవార్డురావటం పట్ల ఆర్ఐఓ కార్యాలయ సిబ్బంది, జిల్లాలోని కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థి సంఘ నాయకులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## గత పాలకులకు పరిపాలన చేతకాదు

మున్సిపల్ శాఖమంత్రి పొంగూరు నారాయణ



**బుచ్చి ఆగష్టు 15 ప్రభాతవార్త** గత పాలకులకు పరిపాలన చేయడం చేతకాదని మున్సిఫల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ విమర్శించారు. బుచ్చిరెడ్డిపాళెంలో 4 కోట్ల రూపాయాలతో నిర్మాణం పూర్తి అయిన మున్సిఫల్ భవనాన్ని ప్రారంబించిన సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. కేంద్రం నుండి వేల కోట్లు నిధులు వస్తే వాటికి మ్యాచింగ్ గ్రాంట్ పెట్టుకోలేక వాటిని మురిగిపోయేలా చేయడం జరిగిందని అన్నారు.చెత్తపైన పన్నువేసిన చెత్త ప్రభుత్వం గత ప్రభుత్వం అని ఆయన తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతోముందు చూపుతో పరిపాలన సాగిస్తు గతంలో ఆగిపోయిన నిధులన్ని తిరిగి కేంద్రం నుండి తెప్పించి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం చేసిన వన్ని అవకతకలే ,గత ప్రభుత్వం చేసింది ఆర్థిక విధ్వంసం అని విమర్శించారు. గత ప్రభుత్వానికి నిధులు తేవడం చేతకాదు.వాటిని ఏలా వినియోగించాలో తెలియదని అన్నారు. ప్రాజక్టులన్ని అసంపూర్ణమే ఒక్క ప్రాజక్టు కూడా పూర్తి చేయలేదు. 2014 ,2019లో మా ప్రభుత్వం హాయంలో టీడ్కో ఇళ్ళు కట్టి పేదలకు ఇచ్చామని అన్నారు.153 లక్షల టన్నుల చెత్తను తొలగించకుండా గత ప్రభుత్వం పోయిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం హాయంలో అభివృద్ధి ,సంక్షేమ సమపాళ్ళలో చేసుకుంటు వెళుతున్నామని అన్నారు. అనంతరం ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతు ప్రస్తుత ఆర్థిక పరిస్థితులలో 4 కోట్ల రూపాయాలతో 3 అంతస్తులు మున్సిఫల్ భవనం నిర్మాణం చేయడం అభినందనీ యమని అన్నారు. మంత్రి పొంగూరు నారాయణ సోంత వ్యాపారాలు పక్కన పెట్టి రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్న గొప్ప నాయకుడుని ప్రశంసించారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెం నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం టౌన్‌లో ఇప్పటి వరకు సుమారు 50 కోట్ల రూపాయాలతో అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు అటు అభివృద్ధి,ఇటు సంక్షేమం రెండు సమానంగా చేసుకొని రాష్ట్రాన్ని అబివృద్ధి చేస్తున్నారని ఆమె కొనియాడారు. మంత్రి పొంగూరు నారాయణ,ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆమె హామి ఇచ్చారు.ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మి,బుచ్చి బ్యాంకు చైర్మన్ ఏటూరు శివరామకృష్ణారెడ్డి,టౌన్ అద్యక్షులు గుత్తా శ్రీనివాసులు, జొన్నవాడ దేవస్ధానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, కమీషనర్ చిన్నబాబు, వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్, క్లష్టర్ ఇంచార్జి వింజం రామానాయుడు,దొడ్ల కోదండరామి రెడ్డి, జనసేన నాయకులు మాదవ్, దుగ్గిశెట్టి హరినాద్, కోవూరు మార్కెటింగ్ చైర్మన్ వంశీదర్‌రెడ్డి సీనియర్‌నాయ కులు కోడూరు కమలాకర్ రెడ్డి, కళ్యాణ్‌రెడ్డి, వీరేంద్ర, పలువురు టిడిపి,జనసేన నాయకులు పాల్గోన్నారు.



## మహనీయుల త్యాగాలను నేటితరం గుర్తించాలి



**సైదాపురం, ఆగస్టు 15, ప్రభాతవార్త :** భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు ఎందరో మహనీయులు ప్రాణత్యాగాలు చేశారని నేటి తరం యువత గుర్తించి వారి అడుగు జాడల్లో నడవాలని సైదాపురం ఎస్సై దురా ప్రసాద్ సూచించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకుని స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో శనివారం మువ్వెన్నల జాతీయ జెండాను విద్యార్థులతో కలిసి ఆయన ఎగురవేశారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేసి మాట్లాడుతూ ప్రజలందరూ దేశభక్తిని అలవర్చుకోవాలని తెలిపారు. ప్రస్తుతం యువత పెడదారిన పడకుండా స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చేజర్లలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గాంధీ, అంబేద్కర్, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు**



**చేజర్ల, ఆగస్టు 15, ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన, ఎంపీడీవో అమర్ ఆధ్వర్యంలో నిర్వహి ంచిన ఈ వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతి నిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.ఎంపీడీవో కార్యాలయంలో జెండా వందనంః ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం స్వీకరించారు. అనంతరం స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయంలో ఎంపీడీవో అమర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, జాతీయ సమైక్యత, ప్రజాసేవ ప్రాధాన్యతను వివరించారు.మహనీయుల విగ్రహాలకు ఘన నివాళులుః అనంతరం చేజర్ల బస్టాండ్ సెంటర్‌లోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి, ఆంధ్ర రాష్ట్ర అవతరణకు విశేష కృషి చేసిన పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.గత ఏడాది నుంచి కొనసాగుతున్న ప్రత్యేక సంప్రదాయంః స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించే కార్యక్రమాన్ని ఎంపీడీవో అమర్ గత ఏడాది నుంచి నిర్వహిస్తుండటంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య సమరయోధులు, సామాజిక సంస్కర్తలు, మహనీయుల సేవలను స్మరించుకోవడం ద్వారా నేటి తరానికి వారి త్యాగాలు, సేవల గురించి తెలియజేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరంఃఈ సందర్భంగా ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి, ఎంపీడీవో అమర్ లు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎంతోమంది మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశ సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా పనిచేయాలని, ప్రజాసేవలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఇందిర, ఎంపీడీవో సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షుడు బూదల్ల వీర రాఘవరెడ్డి,రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ బత్తల కృష్ణయ్య, ఎస్సీ సెల్ నాయకుడు సోమవరపు హజరత్తయ్య,భారతీయ జనతా పార్టీ యువ మోర్చా మండల అధ్యక్షుడు కుండా శివారెడ్డి,జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు ఈఎంసీ జగ్గారెడ్డి,పంచాయతీ కార్యదర్శులు, వివిధశాఖల అధికారులు,ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోవూరులో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



**కోవూరు , ఆగస్టు 15 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో శనివారం 80వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించు కొన్నారు. తహసీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ బషీర్, జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధనకు కృషి చేసిన మహనీ యులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు.. సర్కిల్ కార్యాలయంలోఎస్సై ముత్యాలరావు కోవూరు,పంచాయతీ రాజ్ కార్యాలయంలో డీఈ మోహన్‌రావు, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో డీఈ శ్రీనివాసులు ,వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏడీ అనిత, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ పెంచలయ్య, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ కిషోర్, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, కోవూరులోని సామాజిర ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ టి. పార్వతి మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించి జెండా వందనం స్వీకరించారు.

## మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి



**కోవూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త :** స్వాతంత్ర్య సముపార్జనకు తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా చొరవ చూపిన మహనీయులను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అసిస్టెంట్ సెషన్స్ జడ్జి పి. చైతన్య తెలిపారు. కోవూరులోని కోర్టు ప్రాంగణంలో శనివారం 80వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతకముందు న్యాయమూర్తి జెండాను ఆవిష్కరించి జెండా వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి శివనమ్రత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. శ్రీనివాసులురెడ్డి, న్యాయవాదులు తదితరులు ఉన్నారు. మొక్కలు ప్రాణవాయువును అంది స్తాయి మొక్కలను నాటటమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యత చేపట్టాలని సీనియర్ సివిల్ జడ్జి పి. చైతన్య తెలిపారు. 80వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా విద్యార్థినులకు ఈ సందర్భంగా ఆమె మొక్కలను పంపిణీ చేశారు.

## నరసింహులురెడ్డి సేవలు ఆదర్శనీయం



**కోవూరు ఆగను15ప్రభాతవార్త :** విద్యాభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తూ ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులను ప్రోత్సహిస్తున్న మండల పరిషత్ ఉపాధ్య క్షులు నరసింహులురెడ్డి సేవలు ఆదర్శ నీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉమా ప్రభాకర్ పేర్కొన్నారు. కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఇటీవల 10వ తరగతిలో 500 పైగా మార్కులు సాధించిన 3 విద్యార్థులకు 10 వేలు చొప్పున 3 వేలు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో చదువే కీలకమని, ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చక్కగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.గత సంవత్సరాలుగా వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి ఇటువంటి విద్యార్థులను ప్రోత్సహించే పారితోషకాలను అందజేస్తూనే ఉన్నారన్నారు. ఈ సంవత్సరం పదవ తరగతిలో అత్యంత ప్రతిభ కనబరిచిన శ్రీకృష్ణ 579, పి. వెంకట్ 573, ఎస్‌కే సమీరా 571, లకు ఈ నగదు బహుమతులను అందజేశారు. అనంతరం పాఠశాల విద్యాకమిటీ ఆధ్వర్యంలో నరసింహులురెడ్డిని శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు నృత్య రూపకాలు అందరినీ అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ సునీల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## సమాజాభివృద్ధిలో చదువే కీలకం



**కోవూరు ఆగను15ప్రభాతవార్త :** సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే చదువే కీలకమని కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ శ్రీనివాసులు తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో ఆగస్టు 15వ తేది శనివారం స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా 5,6,7,8,9,10 తరగతుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 6 మంది విద్యార్థులకు కెనరా బ్యాంక్ విద్యా జ్యోతి సపథకం కింద 30 వేలు ఉపకార వేతనం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని తల్లిదండ్రుల ఆశయాలను అనుగుణంగా దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా 5వ తరగతిలో ఎన్. సింధు, 6వ తరగతిలో ఎం. అద్విక రాణి, 7వ తరగతిలో ఈ. సుచిత్ర, 8వ తరగతిలో వి. సిరి, 9వ తరగతిలో కెజ జయ షాలిని, పదవ తరగతిలో గోళ్ల లాస్య మొత్తం నగదును వారి వారి ఖాతాల్లో జమ చేసి బ్యాంక్ పాస్‌బుక్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోఫియా కిరణ్మయి, ఉపాధ్యాయురాలు పర్వీన గీతామాధురి, విద్యా కమిటీ సభ్యులు ఉన్నారుఈ సందర్భంగా ప్రదర్శించిన పలు నృత్య రూపకాలు సభను అలరింపజేశాయి.

## మహనీయులు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి



**కోవూరు ఆగను15ప్రభాతవార్త :** దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు పోరాటాలు ప్రాణ్యా త్యాగాలు చేశారని అటువంటి వారిని నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ ఆదర్శం అవాల్సిన ప్రజాప్రతినిధుల్లో కొందరి వలన పార్లమెంటరీ వ్యవస్థకు కళంకం వస్తుందన్నారు. ఉన్నత పదవుల్లో ఉండేవారు అందరికీ అదర్శంగా ఉండాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబుల నాయకత్వంలో దేశం, రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్యం కోసం పోరాడిన అసువులు బాసిన మహనీయులకు ప్రత్యేక నివాళులర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పి. రాము, రంగారెడ్డి, కె. గోపాల్, మురళీకృష్ణారెడ్డి, సత్యనారాయణరెడ్డి, విజయ్, శివకుమార్, నిరంజన్‌రెడ్డి, మహమ్మద్, జమీర్, భగవాన్, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## కోవూరు మండలానికి 7 పంద్రాగస్టు అవార్డులు



**కోవూరు ఆగను15ప్రభాతవార్త :** కోవూరు మండలానికి సంబంధించి వివిధ రంగాల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ ఉద్యోగులకు శనివారం నెల్లూరులోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో పురపాలక శాఖ మంత్రి డాక్టర్ నారాయణ చేతుల మీదుగా ప్రశంసా అవార్డులు స్వీకరించారు. వీరిలో విద్యాశాఖలో అత్యంత ప్రతిభ కనబరిచిన మండల విద్యాశాఖ అధికారి-2 వై. చెంచులక్ష్మమ్మ విధి నిర్వహణలో అంకితభావం చూపిన ఎక్సైజ్ సీఐ కిషోర్, వెలుగు కార్యాలయంలో సీసీ మురళి, ఆయుర్వేద వైద్యశాలలో టి. మల్లయ్య, కోవూరు గ్రామ పంచాయతీలో స్వీపర్ తిరుపతయ్య, గ్రీన్ అంబాసిడర్ విజయలక్ష్మి, సొసైటీని జిల్లా స్థాయిలో అగ్రగామిగా నిలిచేలా కృషి చేసిన సీఈవో గోవర్ధన్‌రెడ్డికి ఈ అవార్డులు దక్కాయి.

## గీతాంజలిలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



**కోవూరు ఆగను15ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. శ్రీనివాస్ మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగ ఫలితం ద్వారా లభించిన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవాల్సిన భాద్యత యువతపై ఉందన్నారు. కుల మత ప్రాంతీయ భాష విభేదాలకు అతీతంగా యువత దేశాన్ని అగ్రపథంలో నడిపించాలని పిలుపునిచ్చారు. పెహల్గామ్ టెరరిస్ట్ అటాక్ అనంతరం భారతదేశం యొక్క శక్తి మరోసారి ప్రపంచ దేశాలకు చూపించిందన్నారు. అంతకు ముందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అడ్మిషన్ డీన్ డాక్టర్ టీఎన్‌వీఎల్ఎన్ కుమార్, కళాశాల అసిస్టెంట్ పీడీ అనిల్‌కుమార్, ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి వై. మురళీకృష్ణ, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ వి. హరిప్రసాద్, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

## న్యూలిటిల్ ఫ్లవర్‌లో అలరించిన నృత్య రూపకాలు



**కోవూరు ఆగను15ప్రభాతవార్త :** కోవూరులోని కోనమ్మతోటలో ఉన్న న్యూలిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వై. నందకిషోర్ మాట్లాడుతూ మన దేశం కోసం ఎంతో మంది నాయకులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. ఈ రోజు మనమందరం స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే వారి త్యాగఫలమే అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రాథమిక దశ నుంచి ప్రతి విద్యార్థి దేశభక్తి కలిగి దేశానికి సేవ చేయాలనే ఆశయం ఉండాలన్నారు. కళాశాల డైరెక్టర్ వై. అనిత మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో వచ్చిన చిన్నారులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామని, ఇందుకు సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో, ప్రధానోపాధ్యాయులు జి. కోటయ్య, ప్రైమరీ ఇన్‌చార్జి సౌజన్య, హైస్కూల్ ఇన్‌చార్జి విజయలక్ష్మి, బాలు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన పలు నృత్య రూపకాలు సభను అలరింపజేశాయి.

## వైభవంగా పవిత్రోత్సవాలు ప్రారంభం



**కోవూరు ఆగను15ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ దక్షిణాముఖ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం స్వామివారి పవిత్రోత్సవాలు వైకానసాగమ శాస్త్రానుసారంగా వైభవంగా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు జనార్ధనం నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో విశ్వక్సేన ఆధారణ, మేధిని పూజ, వాస్తు హోమం, అంకురార్పణ కార్యక్రమాలు సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా నాసిన శ్రీ సాయి గణేష్ బాబు, కిన్నెర దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు శ్రీకాంతాచార్యులు, పరాంకుశం శ్రీనివాసాచార్యులు, నందకిషోర్ స్వామి, సుబ్బయ్య స్వామి, ఫణీంద్రస్వామి, భక్తులు ఉన్నారు.

## భావిభారత నిర్మాణంలో విద్యార్థుల కీలకపాత్ర



**కోవూరు ఆగను15ప్రభాతవార్త :** వీపీఆర్ పాఠశాలలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించడంలో క్రమశిక్షణతో మెలగడమే నిజమైన దేశ నిర్మాణం అన్నారు. ఎంతో మంది మహనీయుల త్యాగ ఫలంగా నేడు 140 కోట్లపైగా భారతీయులు స్వేచ్ఛగా జీవిస్తున్నారన్నారు. మతాలు వేరైనా మనమందరం భారతీయులం అనే భావనతో ఉండాలని సూచించారు. భావిభారత నిర్మాణంలో విద్యార్థులదే కీలకపాత్రం అన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా స్కూల్ ఫౌండర్ పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఈ పాఠశాలపై మంచి నమ్మకం పెట్టుకున్నారని, విద్యార్థులంతా ఆ లక్ష్యాన్ని సాధించాలని గుర్తు చేశారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

## విశ్వసాయిలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**నెల్లూరు,ఆగస్టు15 ప్రభాతవార్త విద్య :** శనివారం నగరంలోని స్థానిక విశ్వసాయి జూనియర్ కళాశాలలో ఘనంగా 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ, డైరెక్టర్ వై.శివసంకేత్ వైస్.చైర్మన్ కృష్ణమోహన్ లు పాల్గొని జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ సత్యనారయణ మాట్లాడుతు ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే స్వతంత్ర దినోత్సవమని తెలిపారు. 1947 ఆగస్టు 15 నుండి ప్రతి ఏటా స్వతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవటం పరిపాటిగా మారిందన్నారు. డైరెక్టర్ శివసంకేత్ మాట్లాడుతు అమరులను స్మరించుకుంటూ నేడు జాతీయ జెండాను ఆవిష్కరించటం ఎంతో గర్వంగా ఉందన్నారు. అమరుల ఆశయసాధనకు యువత పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్దులు, అద్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చౌదరి భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**కావలి, ఆగష్టు 15, ప్రభాతవార్త :** సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు, మాజీ నెల్లూరు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ద్వారకా లాడ్జి యజమాని గుంటుపల్లి వెంకటేశ్వర చౌదరి శుక్రవారం మృతి చెందడం జరిగింది. ఆయన మృతి పట్ల కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు.వెంకటేశ్వర చౌదరి మరణవార్త తెలిసిన వెంటనే కావలి పట్టణంలోని ఆయన నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, అన్న క్యాంటీన్ చైర్మన్ త్రి వీధి ప్రసాద్ టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాపూరులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**రాపూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త :** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకోని శనివారం రాపూరులో స్వాతంత్ర్య దినోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక యంపీడీఓ కార్యలయంలో మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడు వెంకట స్వామి జాతీయ జెండాను ఎగురువేసి జెండాకు వందనం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ప్రాణాలను సైతం లెక్క చేయక పోరాడి స్వాతంత్ర్యాన్ని సాధించారన్నారు. ప్రతి పౌరుడు దేశ భక్తిని కలిగి దేశ అభివృద్ధికి తనవంతు బాద్యతను నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి 2 జిలానీ బాషా, మండల పరిషత్ సినియర్ సహాయకుడు చంద్రశేఖర్, సిబ్బంది కరుణాకర్,కిశోర్, రాధకృష్ణ, మాజీ వార్డు సభ్యురాలు ఆసీఫా, విశ్రాంత నిటిపారుదల శాఖ డిఇ సర్దార్, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు వున్నారు. పలు కార్యాలయాలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకోని తహశిల్దార్ కార్యలయంలో తహశిల్దార్ లక్ష్మీనరసింహం, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ తిరుమల రావు, డిగ్రీ కళాశాలలో ప్రిన్స్‌పాల్ డాక్టర్ హనుమంతయ్య, వెలుగు కార్యలయంలో ఏపియం చంద్రశేఖర్, వివిధ ప్రభుత్వ,ప్రవేటు కార్యలయాలలో ఆయా కార్యలయాల ఇన్‌చార్జ్‌లు, అన్ని ప్రభుత్వ,ప్రవేటు పాఠశాలల్లో ఆయా పాఠశాలల విద్యాకమిటీ ఛైర్మన్‌లు, పాఠశాల కరస్పాండెంట్‌లు జాతియ జెండాను ఎగురవేశారు.

## విడవలూరులో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**విడవలూరు, ఆగస్టు15 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ ఏ. లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు బాధ్యతగా భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన స్వచ్ఛత, ఆత్మనిర్భర్ భారత్, పర్యావరణ పరిరక్షణ వంటి కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో వెంకటరమణమ్మ, స్థానిక పోలీస్స్టేషన్లో ఎస్ఐ సాయి కళ్యాణ్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో మండల సర్వేయర్ శ్రీలత, ఆర్ఐ అబ్దుస్ సలాం, సీనియర్ అసిస్టెంట్ సుధీర్, ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోటిలింగం మాస్టారి జీవిత సర్వస్వం అధ్యాపకత్వం



**కావలి, ఆగష్టు 15, ప్రభాతవార్త :** కావలి విశ్వోదయ విద్యాసంస్థల వైస్ ప్రెసిడెంట్ కొంపల్లి వేంకట కోటిలింగం (కెవికె ) మాస్టారి జీవిత సర్వస్వం అధ్యాపకత్వమని కర్ణాటక రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి డాక్టర్ జస్టిస్ కె.మన్మధరావు తెలియ జేశారు. స్థానిక రాధాకృష్ణ కళ్యాణమండపం నందు శనివారం కోటిలింగం మాస్టారు సంతాప సభ జరిగింది.ఈ సంతాప సభలో పలువురు ప్రముఖులు, కుటుంబ సభ్యులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా జస్టిస్ కె మన్మధరావు మాట్లాడారు కెవికె విద్యార్థులకు ఆనందాన్ని కలిగిస్తూ,ఆలోచనలను రేకెత్తించే విధంగా బోధించేవారని,మాస్టారు బోధనా నైపుణ్యాలతో పాటు సహనగుణం,అంకితభావం, జవాబుదారీతనం,వృత్తి సంతృప్తి కలిగి ఉండేవారని తెలియజేశారు. మనందరం కూడా వారి గొప్పతనాన్ని,విలువలను ఆదర్శంగా తీసుకొని తమ తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని,వారికి మనమిచ్చే ఘన నివాళి అని తెలియజేశారు. అనంతరం విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కోటిలింగం మాస్టారి మరణం విశ్వోదయకు తీరని లోటు అని తెలియజేశారు.ప్రకాశం జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు ప్రసంగిస్తూ కెవికె కి తరతమ భేదాలు తెలియదని,ఎంత అల్లరి చేసే పోకిరి విద్యార్థితోనైనా ఎంతో ప్రేమగా మమేకమై అతనిలో పరివర్తన కలిగే విధంగా బోధించేవారిని గుర్తుచేసుకున్నారు.అన్నదాత మణి,డాక్టర్ బి.వెంకటేశ్వర్లు,టి. పోతురాజు, డాక్టర్ కృష్ణ ప్రసాద్ బాబు,డాక్టర్ ఓ.శేషయ్య,పట్నం మోహన్,సి.శారద,డాక్టర్ డి. వెంకటరావు,కాకి మాలకొండయ్య తదితరులు పాల్గొని కోటిలింగం మాస్టారితో ఉన్న జ్ఞాపకాలని, అనుబంధాన్ని గుర్తు చేసుకోవడం జరిగింది. కావలి అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ విక్రమ సిన్హా, సీనియర్ సివిల్ జడ్జి గీతారాణి, ప్రిన్సిపల్, జూనియర్ సివిల్ జడ్జి ఈ. సుధాకర్, జవహర్ భారతి, విశ్వోదయ సంస్థల ప్రస్తుత, విశ్రాంత అధ్యాపకులు, ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కావలి, ఆగష్టు 15, ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కావలి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సూచనలతో స్థానిక వైసిపి కార్యాలయం నందు వైసీపీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ వందనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు స్వాతంత్రం వచ్చి ఏళ్లు గడుస్తున్న స్వాతంత్ర ఫలాల కోసం ఇప్పటికి ఎదురు చూడాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి పాలకుల నిరక్ష ్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు.ప్రజల సమస్యలను పరిష్కరించి సంక్షేమ అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివ కుమార్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు కనమర్లపూడి వెంకటనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పందిటి కామరాజు,జిల్లా కార్యదర్శిలు గంధం ప్రసన్నాంజనేయులు, నెల్లూరు వెంకటేశ్వర రెడ్డి,వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భావి భారత నిర్మాణంలో విద్యార్థులదే కీలక పాత్ర



**నెల్లూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త - వైద్యం :** విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలు సాధించడం, క్రమశిక్షణతో మెలగడమే నిజమైన దేశ నిర్మాణమని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నెల్లూరు, కనపర్తిపాడులోని వీపీఆర్ ఫౌండేషన్‌కు చెందిన వీపీఆర్ స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగిస్తూ, దేశ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగఫలంగానే నేడు 140 కోట్లకు పైగా భారతీయులు స్వేచ్ఛగా జీవిస్తున్నారని అన్నారు. మన కులాలు, మతాలు వేరైనా మనమందరం భారతీయులమనే భావనతో ఉండాలని సూచించారు. భావి భారత నిర్మాణంలో విద్యార్థులదే కీలక పాత్ర అని స్పష్టం చేశారు. విద్యార్థులు బాగా చదువుకోవడం, ఒక చెట్టు నాటడం, క్రమశిక్షణతో జీవించడం వంటివి కూడా దేశ నిర్మాణంలో భాగమే అవుతాయని అన్నారు. విద్యార్థులు చేసే మంచి పనులే వారి భవిష్యత్తును, తద్వారా దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాయని పేర్కొన్నారు.ప్రతి ఒక్క విద్యార్థి చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే ఈ స్కూల్ ఫౌండర్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆశయమని తెలిపారు. విద్యార్థులంతా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కృషి చేసి, ఆయన కలను నెరవేర్చాలని ఆకాంక్షించారు.

## వైద్య రంగంలో విశిష్ట సేవలుకు కిమ్స్ హాస్పిటల్ వైద్యులకు అవార్డు ప్రధానం



**నెల్లూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త - వైద్యం :** నెల్లూరు జిల్లాలో గత 26 సంవత్సరాలుగా ఎన్నో లక్షల మంది గుండె వ్యాధి గ్రస్తులకు విశిష్ట వైద్య సేవలు అందించి 50 వేల మందికి పైగా యాన్జిఓ ప్లాస్టీ, పేస్ మేకర్ వంటి ప్రొసీజర్లు చేసి ప్రాణదానం చేసినటువంటి ప్రముఖ గుండె వైద్య నిపుణులు కిమ్స్ హాస్పిటల్ హెచ్ఓడి అండ్ చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సిఎస్ శ్రీనివాస రాజుకి శనివారం 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మన నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేసారు. అదే విధంగా 2025 - 26 సంవత్సరంలో నెల్లూరు జిల్లా ప్రజలకు కిమ్స్ హాస్పిటల్ తరఫున సామాన్య ప్రజలకు సహితం అందుబాటులో ఉండే విధంగా ఎన్నో ప్రత్యేకమైనటువంటి హెల్త్ ప్యాకేజీలను అతి తక్కువ ధరలకే అమల్లోకి తీసుకొనీ రావడమే కాకుండా కిమ్స్ హాస్పిటల్‌లో ఎంతోమంది పేదవారికి పసి పిల్లలకు అతి తక్కువ ఖర్చులతోనే కార్పొరేట్ వైద్యాన్ని అందించినందుకు గాను, ప్రజలకు వారి యొక్క ఆరోగ్యం పై మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించినందుకు కిమ్స్ హాస్పిటల్ హెడ్ ఆపరేషన్స్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రోహిణి ప్రియ లక్ష్మికి కూడా మన జిల్లా కలెక్టర్, మంత్రి చేతుల మీదుగా ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో విశిష్ట సేవ ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఇటువంటి గౌరవప్రదమైనటువంటి విశిష్ట సేవ ప్రశంస పత్రాలను పురస్కారాన్ని పొంది కిమ్స్ హాస్పిటల్ పేరు ప్రతిష్టలను పతాకస్థాయికి చేర్చిన డాక్టర్ సిఎస్ శ్రీనివాసరాజుని, రోహిణి ప్రియ లక్ష్మిని కిమ్స్ హాస్పిటల్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డైరెక్టర్ అద్విక్, రీజినల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, అభినందించారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బుచ్చి ఆగష్టు 15 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీలోని వవ్వేరు-2 సచివాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వ హించారు. వైస్ ఛైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్,కౌన్సిలర్ షేక్.ఫకీలా బేగం మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఎందరవీరల త్యాగఫలమే మన నేడు అనుభవిస్తున్న స్వేచ్ఛా వాయువులు అని వారు కొనియాడారు. నేటి తరం వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్ళిలని అన్నారు.ఈకార్యక్రమంలో భాగంగా విద్యార్దులకు మిఠాయిలు పంచిపెట్టారు.ఈకార్యక్రమంలో మైనార్టీ నాయకులు పఠాన్ మహబూ భాషా,డాక్టర్ అల్లాబక్ష్, అక్తర్,సుభానీ, పలువురు మైనార్టీనాయకులు పాల్గోన్నారు.

## మువ్వన్నెల జెండాను ఎగువేసిన ఆనం ప్రసాద్‌రెడ్డి



**సంగం ఆగష్టు 14 ప్రభాతవార్త :** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యాలయం వద్ద మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. మాజీ సర్పంచ్, తెలుగుదేశం నాయకులు ఆనం ప్రసాద్‌రెడ్డి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోదులను ఒక్కసారి గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతు స్వాతంత్ర సమరయోదుల జీవితాలు మనకు ఆదర్శమని అన్నారు.నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని ఒక లక్ష్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు.ఈకార్యక్రమంలో సెక్రటరీ ఉదయ్ సిబ్బంది,ఉపాధ్యాయులు అంగన్‌వాడీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## దొడ్ల రంగారెడ్డి పేరుతో స్కూల్‌కి వాటర్ ప్యూరిపై బహుకరణ



**బుచ్చి ఆగష్టు 15 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని పెద్దూరులోని మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు త్రాగునీటి కోసం టిడిపి నేత దొడ్ల కోదండరామిరెడ్డి ఆయన పెద్దనాన్న వైమానిక వీరుడు దొడ్ల రంగారెడ్డి పేరుమీద వాటర్ ప్యూరిపై బహుకరించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు తమ కుటుంబం మొదటి నుండి అనేక సేవా కార్యక్రమాలు చేసిందని అన్నారు. పేదవారికి సహాయం చేయాలన్న సంకల్పం మా పెద్దల నాటి నుండి వస్తుందని అన్నారు.ఈ సందర్బంగా టీచర్లకు,విద్యార్దులకు అందరికి 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గోన్నారు.

## బుచ్చిరూరల్ బ్యాంకులో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బుచ్చి ఆగష్టు 15 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం రూరల్ బ్యాంకులో 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బ్యాంకు ఛైర్మన్ ఏటూరు శివరామ కృష్ణారెడ్డి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు .ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ఎంతో మంది మహానీయుల త్యాగఫలమే స్వాతంత్ర్య దినోత్సం అని ఆయన తెలిపారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహానీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. నేడు భారతదేశం అన్ని రంగాలలో ముందుకు వెళుతుందని,అలాగే సహకార సంఘం కూడా మరింత ముందుకు వెళ్లేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో డైరక్టర్లు మాచవరం శ్రీనివాసులు, కృష్ణయ్య, సిఇఒ అశోక్ బ్యాంకు సిబ్బంది పాల్గోన్నారు.

## మువ్వన్నెల జెండాను ఎగురవేసిన పిఆర్‌డిఇ శ్రీనివాసులురెడ్డి



**బుచ్చి ఆగష్టు 15 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని స్పెషల్ పంచాయితీరాజ్ కార్యాలయంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పిఆర్‌డిఇ తుమ్మల శ్రీనివాసులురెడ్డి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.ఈకార్యక్రమంలో విద్యార్థులు దేశ భక్తి గీతాలు ఆలపించారు. అనంతరం శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు స్వాతంత్ర్య సమరయోదులను గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. నేడు దేశం అన్ని రంగాలలో ముందుకు వెళుతుందని,భారతదేశం ప్రపంచంలో అగ్రగామి అయ్యేందుకు యువత అడుగులు వేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్బంగా ఉత్తమ పురస్కార అవార్డు అందుకున్న తుమ్మల శ్రీనివాలురెడ్డిని అందరు అబినదించారు.ఈకార్యక్రమంలో స్పెషల్ పంచాయతీరాజ్ సిబ్బంది పాల్గోన్నారు.

## శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బుచ్చి ఆగష్టు 15 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీలోని శ్రీ వివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో ఘనంగా80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా కమీషనర్ చిన్నబాబు పాల్గోన్నారు. ఆటల పోటీలలో విజేతలైనవారికి కరస్పాండెంట్ రామసుబ్బారెడ్డితో కలిసి బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్బంగా కమీషనర్ చిన్నబాబు మాట్లాడుతు దేశం అన్ని రంగాలలో ముందుకు వెళుతుంది. విద్యార్దులు ఉన్నత చదువులు చదివి అన్ని రంగాలలో ఉన్నత స్దాయికి ఎదగాలని ఆయన సూచించారు.ఈ సందర్బంగా కమీషనర్ అందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్దులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్ని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గోన్నారు.

## రెయిన్‌బో ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బుచ్చి ఆగష్టు 15 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీలోని రెయిన్‌బో ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో 80 వస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల కరస్పాండెంట్ చిట్టిబాబు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. చిన్నారులు దేశభక్తి గీతాలు ఆలపించారు. చిన్నారులు వేసిన వేషదారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ చిట్టిబాబు మాట్లాడుతు ఎంతో మంది ప్రాణ త్యాగమే నేటి మన స్వేచ్ఛావాయువులని అన్నారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన త్యాగధనులను గుర్తు చేసుకోవాలని చెప్పారు. దేశం అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలంటే యువత చాలా కీలకమని అన్నారు. విద్యార్దులు ఒక లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలు సాధించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గోన్నారు.

## అట్టహాసంగా రవీంద్రభారతి స్కూల్లో పంద్రాగస్టు వేడుకలు



**నెల్లూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త - కలెక్టరేట్ :** నెల్లూరు నవాబుపేట బ్రాంచ్‌లోని రవీంద్ర భారతి పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ బి. లక్ష్మీపతి పాల్గొని పతాకావిష్కరణ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అతిథి ముట్లుడుతు ప్రతి విద్యార్థి కష్టపడి, చదివి భవిష్యత్ లో మంచి పౌరులుగా ఎదిగి దేశ అభివుడికి తోడ్పాలని ఉపచ్వనించారు. తదనంతరం అతిథి చేతులు మీదుగా వివిధ పోటీలలో గెలిపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందచేయడం జరిగింది. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం డీన్. శ్రీనివాసుల రెడ్డి, ప్రిన్సిపాల్ నిరూపన, అకాడమిక్ ఇన్‌చార్జ్ రేష్మ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమను జయప్రదం చేశారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**చిల్లకూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త :** చిల్లకూరు మండలం బల్లవోలు గ్రామం నందు గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకుడు, మాజీ ఉప సర్పంచ్ దువ్వూరు వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నందు 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను స్కూలు పిల్లలు, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు నడుమ వైభవంగా నిర్వహించారు. ఈ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో చదువుతున్నటువంటి పిల్లలకు ఆటల పోటీలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వారికి బహుమతులు ప్రధానోత్సవం చేసారు. ఈ స్వాతంత్ర దినోత్సవానికి గుర్తుగా పాఠశాల నందు పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించినటువంటి దువ్వూరు వినయ్ కుమార్ రెడ్డిని పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 80 ఏళ్ల స్వతంత్ర భారతంలో బిజెపి ఇంకా కుల వివక్షను ప్రోత్సహిస్తోంది



**నెల్లూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త - అగ్రికల్చర్ :** స్వాతంత్రం సిద్ధించి 80 ఏళ్ళు అయినప్పటికీ దేశంలో భారతీయ జనతా పార్టీ ఇంకా కుల వివక్షను ప్రోత్సహిస్తూనే ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరులోని ఇందిరా భవన్‌లో శనివారం కాంగ్రెస్ పార్టీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశ సమైక్యతను సమగ్రతను బిజెపి దెబ్బతీస్తోందని విమర్శించారు. 80 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఆ పార్టీ ఇంకా కుల వివక్షను ప్రోత్సహించడం సిగ్గుచేటన్నారు. దేశ ప్రజలంతా సమాన హక్కులు కలిగి ఉండాలని, కుల వ్యవస్థ, ఆర్థిక అసమానతలు తొలగిపోవాలని కలలుగన్న అంబేద్కర్ ఆ దిశగా రాజ్యాంగాన్ని రచిస్తే ఈనాడు నరేంద్ర మోడీ ప్రభుత్వం కుల వివక్షకు ఆజ్యం పోస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో ప్రసంగిస్తే, ఆ మైదానాన్ని బిజెపికి అనుబంధంగా పనిచేస్తున్న విశ్వహిందూ పరిషత్, శ్రీరామ సేన సంఘం సభ్యులు సంప్రోక్షణ చేసి శుద్ధి చేయడం ఎంతవరకు సబబు అని డిమాండ్ చేశారు. శ్రీరామసేన సంఘం సభ్యులు, మల్లికార్జున ఖర్గే దళితుడని, యజ్ఞాలు యాగాలు చేయడం సిగ్గుచేట అన్నారు. ఈ అంశంపై భారతీయ జనతా పార్టీ దేశ ప్రజలకు ఏం సందేశం ఇస్తుందని ప్రశ్నించారు. శ్రీరామసేన సంఘ సభ్యులపై వెంటనే అట్రాసిటీ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు 33 శాతం కూడా రిజర్వేషన్లు కల్పించలేని పార్టీ బిజెపి పార్టీ అని విమర్శించారు. పెరుగుతున్న జీఎస్టీతో అనేక వ్యాపారాలు మూతపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకురాలు పల్లం రెడ్డి యశోదర మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం సాగించి, స్వాతంత్రానంతరం కూడా దేశంలో సంపూర్ణ స్వేచ్ఛ స్వాతంత్రాలను తీసుకొచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. స్వాతంత్రం వచ్చి 80 ఏళ్లు పూర్తి అయినా బిజెపి ఇంకా కుల వివక్షను ప్రోత్సహిస్తూ దేశాన్ని తిరోగమనం వైపు నడిపిస్తోందని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో ప్రజాస్వామ్య విలువలు దిగజారిపోతున్నాయని వివరించారు. దేశంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను కల్పించే పార్టీ కాంగ్రెస్ పార్టీయేనని పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో అశువులు బాసిన త్యాగధనులను కాంగ్రెస్ పార్టీ మరువదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు టీ. బాల సుధాకర్, ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, సిటీ అధ్యక్షులు ఇర్ఫాన్, నేతలు ఉడతా వెంకట్రావు, పచ్చ మధు, మహిళా నేతలు సుజాత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా మొగరాల సురేష్



**నెల్లూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త – అగ్రికల్చర్ :** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నెల్లూరు నగరానికి చెందిన సీనియర్ బీజేపీ నాయకులు మొగరాల సురేష్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కమిటీ నుంచి శనివారం అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా మొగరాల సురేష్ మాట్లాడుతూ తనకు ఈ బాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ బీజేపీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. – 33 ఏళ్లుగా పార్టీ సిద్ధాంతాల కోసం మొగరాల మొగరాల సురేష్ 1992 నుంచి రాజకీయ, సామాజిక రంగాల్లో చురుగ్గా పనిచేస్తున్నారు. తొలుత ఏబివిపిలో వివిధ బాధ్యతలు నిర్వహించిన ఆయన అనంతరం బీజేవైఎంలో పలు బాధ్యతలు చేపట్టి అంకితభావంతో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించారు. ఆర్‌ఎస్‌ఎస్‌కు సంబంధించిన ప్రాథమిక శిక్షా వర్గ, ప్రథమ వర్ష శిక్షణను కూడా ఆయన పూర్తి చేశారు. దివంగత నేత, నెల్లూరు నగర బీజేపీ మాజీ అధ్యక్షులు స్వర్గీయ సీహెచ్. రామకృష్ణారెడ్డి ప్రోత్సాహంతో బీజేపీలోకి వచ్చిన అనంతరం నెల్లూరు నగరంతో పాటు జిల్లాలో పార్టీ నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో కీలకంగా వ్యవహరించారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా నాలుగు పర్యాయాలు పనిచేసి పార్టీ నాయకత్వ మన్ననలు పొందారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా నాలుగు పర్యాయాలు బాధ్యతలు నిర్వహించిన మొగరాల సురేష్, ప్రజా ఉద్యమాల ద్వారా యువతను బీజేపీ వైపు ఆకర్షించేందుకు కృషి చేశారు. పార్టీ రాష్ట్ర, జిల్లా స్థాయిలో నిర్వహించిన పలు ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఈ క్రమంలో పలుమార్లు అరెస్టై పోలీస్ కేసులను ఎదుర్కొని జైలుకు కూడా వెళ్లారు. కోవిడ్ సమయంలో బీజేపీ ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన ఆయన, అనంతరం మూడు పర్యాయాలు ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. ఓబిసి మోర్చా కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించడంతో పాటు వ్యక్తిగతంగా పలు ప్రాంతాల్లో పర్యటించారు. నెల్లూరు జిల్లాలో ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశాలను రెండుసార్లు నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. తన సుదీర్ఘ పార్టీ సేవలను గుర్తించి రాష్ట్ర కార్యవర్గంలో సభ్యుడిగా అవకాశం కల్పించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి మొగరాల సురేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తీసుకున్న ప్రతి నిర్ణయం నాకు శిరోధార్యం అన్నారు. నాకు అప్పగించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని తెలిపారు. ప్రస్తుతం ఆయన హాస్పిటల్ కమిటీ, మెడికల్ కాలేజీ అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.మొగరాల సురేష్ నియామకంపై నెల్లూరు జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

## నవ్యతేజ ప్రతిభకు ప్రభుత్వ పురస్కారం



**నెల్లూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త – కలెక్టరేట్ :** నెల్లూరుకు చెందిన కూచిపూడి నృత్య కళాకారిణి, యువ సామాజిక సేవికురాలు ఎ.నవ్యతేజ తన ప్రతిభకు ప్రభుత్వ పురస్కారం అందుకున్నారు. ఆమె వొల్ఫ్ జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్ చదువుతున్నారు. శనివారం నెల్లూరు కవాతు మైదానంలో ఘనంగా జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆమె ప్రతిభకు గుర్తింపుగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. విద్యారంగంలో రాణిస్తూనే, మరోవైపు కూచిపూడి నృత్యం ద్వారా సాంస్కృతిక రంగంలో పలు ప్రదర్శనలు ఇస్తూ ఈ శాస్త్రీయ కళను ప్రోత్సహిస్తున్న నవ్యతేజ, సామాజిక సేవా రంగంలోనూ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. సమాజం పట్ల ఆమె చేస్తున్న సేవలను, కళా రంగానికి అందిస్తున్న కృషిని గుర్తించిన ప్రముఖులు ఆమెను ఈ వేదికపై ఘనంగా సత్కరించారు. రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న నవ్యతేజను కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు అభినందిస్తూ భవిష్యత్తులో ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఏపిలోనే ప్రైవేటు ఆసుపత్రుల్లో అతి పెద్ద డయాలసిస్ కేంద్రం

**నెల్లూరు అపోలో హాస్పిటల్‌లో ఆవిష్కృతం**



**నెల్లూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త – వైద్యం :** వైద్య రంగంలో అపోలో హాస్పిటల్ సంస్థ ముందుకు దూసుకెళుతోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా వైద్య సేవలతో పాటూ ఆధునికి వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకొస్తూ ప్రజల ఆరోగ్యానికి రక్షణగా నిలుస్తోంది. ప్రపంచ అవయవ దాన దినోత్సవాన్ని పురస్కరించుకొని తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేటు ఆసుపత్రుల రంగంలో అతిపెద్ద కిడ్నీ డయాలసిస్ కేంద్రాన్ని నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌లో అందుబాటులోకి తీసుకొచ్చింది. శుక్రవారం ఈ కేంద్రాన్ని ప్రారంభించింది. నెల్లూరు అపోలో హాస్పిటల్ నెఫ్రాలజీ విభాగ అధిపతి డాక్టర్ ఏకె చక్రవర్తి, డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, యూనిట్ హెడ్ విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు ఈ నూతన విభాగాన్ని ప్రారంభించారు. ప్రపంచ అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా వారు మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో అతిపెద్ద డయాలసిస్ కేంద్రం కేవలం నెల్లూరులోని అపోలో హాస్పిటల్ లో ఏర్పాటు చేయడం గర్వకారణంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. నెల్లూరు కేంద్రంగా అపోలో హాస్పిటల్ ప్రారంభించిన ఎనిమిదిన్నర ఏళ్ల కాలంలో 125 కిడ్నీ మార్పిడి ఆపరేషన్లను విజయవంతంగా నిర్వహించామని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించిన ఈ ఘనత ఆంధ్రప్రదేశ్‌లోనే ఏ ఇతర ఏ హాస్పిటల్స్‌కు లేదని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా, సామాజిక బాధ్యతతో అపోలో హాస్పిటల్ సంస్థ పనిచేస్తుందని వెల్లడించారు. అవయవాల మార్పిడి కోసం ఇక ఎక్కడికీ పోవాల్సిన పనిలేదని, అపోలో హాస్పిటల్ సమర్థవంతంగా ఆ పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నెఫ్రాలజీ వైద్యులు డాక్టర్ మస్తాన్ వలీ, డాక్టర్ రాకేష్, యూరాలజీ వైద్యులు డాక్టర్ నిశ్చల్ ప్రసాద్ రెడ్డి, డాక్టర్ రంగనాథన్, అనస్థీషియా విభాగ అధిపతి డాక్టర్ రాజమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా 40 మంది మెప్మా మహిళలకు ఎగ్ కార్ట్స్



**నెల్లూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త – వైద్యం :** నెల్లూరు నగరంలోని శనివారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మెప్మా మహిళలకు కూటమి ప్రభుత్వం స్వయం ఉపాధి కానుక అందించింది. గోమతినగర్ క్యాంపు కార్యాలయంలో శనివారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ 40 మంది మెప్మా మహిళలకు ఎగ్ కార్ట్ బండ్లను పంపిణీ చేశారు. ఎగ్ కార్ట్స్ అందుకున్న మహిళలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించిన ఒక కుటుంబం-ఒక వ్యాపారవేత్త లక్ష్యంలో భాగంగా మెప్మా-నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ మధ్య కుదిరిన ఒప్పందం ద్వారా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎగ్ కార్ట్ అనేది కేవలం ఒక బండి పంపిణీ కార్యక్రమం కాదని, ఒక మహిళ చేతిలో ఉపాధి సాధనం పెట్టి ఒక కుటుంబానికి ఆదాయ మార్గం చూపించే కార్యక్రమమని పేర్కొన్నారు. ఒక్కో ఎస్‌హెచ్‌జి మహిళకు సుమారు రూ.50 వేల విలువైన ఎగ్ కార్ట్‌ను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చిన్న వ్యాపారంగా ప్రారంభించి, కష్టపడి పనిచేస్తే ప్రతిరోజూ ఆదాయం పొందే అవకాశం ఉంటుందన్నారు. మహిళ చేతిలో సంపాదన ఉంటే కుటుంబం ఆర్థికంగా బలపడుతుంది. కుటుంబం బలపడితే సమాజం బలపడుతుంది. అందుకే మహిళా సాధికారతే కుటుంబ సాధికారత అని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 300 మంది మహిళలకు ఎగ్ కార్ట్స్ పంపిణీ చేశామని మంత్రి వెల్లడించారు. నెల్లూరు జిల్లాలో తొలి విడతలో ఏడు ఎగ్ కార్ట్స్ పంపిణీ చేయగా, రెండో విడతలో భాగంగా శనివారం 40 మందికి అందించినట్లు తెలిపారు. రెండు విడతల్లో కలిపి జిల్లాలో మొత్తం 47 ఎగ్ కార్ట్స్ పంపిణీ చేసినట్లు చెప్పారు. నెల్లూరు నగరానికి చెందిన 20 మంది మహిళలకు ఈ రోజు ఎగ్ కార్ట్స్ అందించడం జరిగిందన్నారు. మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా కాకుండా వ్యాపారవేత్తలుగా, ఆర్థికంగా స్వావలంబన కలిగిన శక్తిగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఎస్‌హెచ్‌జి మహిళలకు ఇప్పటికే పొదుపు, ఆర్థిక నిర్వహణ, బ్యాంకింగ్ వంటి అంశాల్లో అనుభవం ఉందని, ఇప్పుడు ఆ అనుభవానికి వ్యాపార నైపుణ్యాన్ని జోడిస్తున్నామని చెప్పారు. ప్రతి ఇంట్లో ఒక ఉద్యోగి అనే ఆలోచనను దాటి ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని తెలిపారు.స్వాతంత్ర్య దినోత్సవం రోజున మహిళలకు స్వయం ఉపాధి కల్పించే కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దేశానికి రాజకీయ స్వాతంత్రం వచ్చినట్లే ప్రతి కుటుంబం, ప్రతి మహిళ ఆర్థికంగా స్వతంత్రంగా నిలబడే పరిస్థితి రావాలని ఆకాంక్షించారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి, ఉపాధి, సంపద సృష్టికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసి వారికి మార్కెట్, బ్యాంకు రుణాలు, శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మహిళలకు పంపిణీ చేసిన ఎగ్ కార్ట్స్‌ను కేవలం ప్రభుత్వ కానుకగా భావించవద్దని మంత్రి సూచించారు. మీ చేతిలోకి వచ్చిన ఎగ్ కార్ట్ మీ కుటుంబ భవిష్యత్తుకు పెట్టుబడి. దీన్ని సద్వినియోగం చేసుకుని మీ ఆదాయాన్ని పెంచుకోవాలి. మీ పిల్లల చదువుకు, కుటుంబ అవసరాలకు అండగా నిలవాలి అని మహిళలకు సూచించారు. ఈ రోజు ఎగ్ కార్ట్‌తో ప్రారంభించిన ప్రయాణం రేపు సొంత దుకాణం, సొంత వ్యాపారంగా ఎదగాలని, భవిష్యత్తులో మరింత మంది మహిళలకు ఉపాధి కల్పించే స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం మీకు చేయూత ఇస్తుంది.. మీరు మీ కష్టంతో విజయాన్ని సాధించాలని మంత్రి నారాయణ పిలుపునిచ్చారు. మెప్మా, ఎన్‌ఈసిసి, ఎస్‌హెచ్‌జి మహిళలు సమన్వయంతో పనిచేస్తే ఈ కార్యక్రమం మరింత విజయవంతమై, రాష్ట్రవ్యాప్తంగా వేలాది కుటుంబాలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేలా విస్తరించగలదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ కిరణ్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పిటిసి విజేతా రెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు, టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు



**వింజమూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త :** వింజమూరు మండలంలోని వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలు సంస్థలు త్రివర్ణ పతాకాలను ఎగురవేసి వందన సమర్పణ గావించారు స్థానిక శ్రీ నేతాజీ వికాస్ ఇన్ఫాంట్ జీసస్ శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు కరస్పాండెంట్లు ప్రధానోపాధ్యాయులు జెండావిష్కరణ గావించి వందన సమర్పణ కావించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులు విద్యార్థులు మిఠాయిలు పంచిపెట్టారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ఎం ఉమామహేశ్వరరావు ఆ గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ డిప్యూటీ ఎంపీడీవో కె రామారావు, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దారు స్వర్ణ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వనిపెంట హైమావతి, అన్ని సచివాలయాలలో సచివాలయ కార్యదర్శులు స్థానిక సొసైటీ కార్యాలయం నందు సొసైటీ చైర్మన్ చల్ల వెంకటేశ్వర్లు యాదవ్ ఇతర ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణగా ఉంచారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన దేశం వందల సంవత్సరాలుగా విదేశీయుల పాలనలో మగ్గి 1947 ఆగస్టు 14వ తేదీ రాత్రి స్వాతంత్ర్యాన్ని పొందిందని ఈ స్వాతంత్రం వెనుక అనేకమంది భారతీయుల ప్రాణత్యాగం ఉందని గుర్తు చేశారు. ఎందరో మహనీయుల త్యాగపరితమే ఈనాడు అను స్వేచ్ఛ వాయువులను పీల్చుకుంటున్నామని తెలిపారు. కనుక వారి త్యాగ ఫలితంగా వచ్చినస్వాతంత్రియాన్ని అను కాపాడుకుంటూ దేశ అభివృద్ధికి పాటు పడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ వికాస్ కళాశాల కరస్పాండెంట్ కె.వి రత్నం శ్రీ వివేకానంద కరస్పాండెంట్ ఎం గోపాల్ రెడ్డి, ఇన్ఫాంట్ జీసస్ కరస్పాండెంట్ ఐజాక్ రవి, ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మహేష్, జి శ్రీనివాసరావు, వింజమూరు జడ్పిటిసి గణపం బాలకృష్ణారెడ్డి, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు వనిపెంట వెంకటసుబ్బారెడ్డి ఆయా కార్యాలయాల సంస్థల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తాళ్లూరులో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



**బిట్రగుంట ఆగష్టు 15 ప్రభాతవార్త :** బోగోలు మండలం తాళ్లూరు గ్రామ ఉన్నత పాఠశాలలో శనివారం 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు వివి నరేంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ టి. విజయలక్ష్మి, సొసైటీ డైరెక్టర్ లక్కాకుల మాధవరావు, ఇండ్ల శ్రీనివాసులు పులి సుబ్బారావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేంద్ర మాట్లాడుతూ ప్రతి ఏడాది జాతీయ పండుగల సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు, ప్రోత్సాహక బహుమతులు నాగులవరం సొసైటీ మాజీ అధ్యక్షులు, మాజీ గ్రామ సర్పంచ్ సుంకే మాల్యాద్రి కుమారుడు ప్రవాస ఆంధ్రుడుఅయిన మధుసూదన్ అందించారని సభాముఖంగా కృతజ్ఞతలు తెలిపారు.

## గణేష్ ఉత్సవ సమితి జిల్లా నూతన కమిటీఎంపిక అధ్యక్షులుగా ఎంపికైన వాయుగండ్ల వెంకటేశ్వర్లు



**నెల్లూరు,ఆగస్టు15 ప్రభాతవార్త విద్య :** గణేష్ ఉత్సవ సమితి నెల్లూరు జిల్లా నూతన కమిటీని సమితి రాష్ట్ర అధ్యక్షులు చలసాని ఆంజనేయులు, ఉపాధ్యక్షులు బయ్యా వాసు లు ప్రకటించారు. శనివారం నగరంలోని స్థానిక వారాహి కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమంలో వారు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపికచేశారు. కాగా ఈ నూతన జిల్లా కమిటీ అధ్యక్షులుగా వర్చుసా సంస్థ అధినేత, శ్రీశైలం దేవస్థానం పాలకమండలి ప్రత్యేక ఆహ్వాన సభ్యులు వాయుగండ్ల వెంకటేశ్వర్లు ఎంపికైయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా వేలూరు మహేష్, మధుసూదన్‌రెడ్డి, రాఘవ రంగా, శ్రీహరి, జెట్టి గోపిరెడ్డి, ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్, కార్యదర్శిగా గడ్డం విజయకుమార్, అమర్నాద్‌రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శిగా అమరావతి కృష్ణారెడ్డి, కోశాదికారిగా ఏవిఆర్ మెహన్‌రావు, సురేష్‌లు ఎంపికైయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతు గంగాధర్‌తిలక్ స్ఫూర్తితో ఉత్సవాలు అందరి సహకారంతో వేడుకగా జరపాలని కోరారు. నూతన జిల్లా అధ్యక్షులు వాయుగండ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతు తమపై నమ్మకంతో ఎంపిక చేసిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం, ప్రజలు, అందరి సమీష్టి సహకారంతో వినాయకుత్సవాలను వేడుకగా జరిపేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తామన్నారు. సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని పరిష్కరించేదుకు పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సమితి గౌరవ అధ్యక్షులు పిట్టి సత్యనాగేశ్వరరావు, కొండపల్లి శ్రీకాంత్, ఈశ్వరయ్య, మహేష్,ఫణి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కోట, ఆగస్టు 15 ప్రభాతవార్త :** కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్‌సిసి క్యాడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. కెప్టెన్ జి.మాధవయ్య, సబ్ లెఫ్టినెంట్ జనార్ధన్, రవీంద్రారెడ్డి, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాసులు పేర్కొన్నారు.

